అరుణతార

కథలు సంకలనం: 10

# పద్మ

మరికొన్ని కథలు • 1988



తొలి ప్రచురణ : జనవరి, 2016

ముఖచిత్రం : రాజు ఈపూరి

*ప్రచురణ*

**చరిత**

12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,

ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,

గోకుల్‌నగర్, తార్నాక,

సికింద్రాబాద్ - 500 017.

ఫోన్ : 9866559867

*ప్రతులకు*

నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.

మైత్రి బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 30/-***

*ముద్రణ*

చరిత ఇంప్రెషన్స్

హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | పద్మ | – జి.కళ్యాణరావు | 7 |
| 2. | సన్నజీవాలు | – పి.చంద్ | 23 |
| 3. | ఈగగాడూ–దున్నపోతూ | – వాసు | 34 |
| 4. | పునాదిరాళ్ళు | – అమరజ్యోతి | 37 |
| 5. | ప్రశ్న | – రాణి శివశంకర శర్మ | 51 |
| 6. | ఇకపైన | – సిహెచ్. అబ్రహాం | 54 |
| 7. | మాబడి | – మయూరి | 55 |
| 8. | హత్య | – బి.కనకసుందరరావు | 65 |
| 9. | షురూ | – యస్సెల్ | 72 |
| 10. | మాలోనివాడివే మావాడివే | – సిహెచ్. అబ్రహాం | 80 |
| 11. | సంజె నీడలు | – శ్యామ్ | 81 |
| 12. | లక్ష్మమ్మ | – రజని | 93 |

# పద్మ

జి. కళ్యాణరావు

నేను మీకు కథ చెప్పటంలేదు. కథ చెప్పే సత్తాగల కథకుణ్ణీ కాదు. కాని పద్మని గూర్చి చెపుతున్నాను. కేవలం చెప్పడంమాత్రం చేస్తున్నాను. కుటుంబరావు గారు బ్రతికుంటే, పద్మ ఆయన్కి తెలుసుంటే చాలా గొప్పగా చెప్పుండేవారు. వాస్తవ పాత్రని సాహిత్యంలో బ్రతికించడం అంత చిన్న విషయం కాదు. బహుశా కాళీపట్నానికి, రాచకొండకి పద్మ పరిచయం అయివుండదు. చెప్పే పద్ధతిలో ఏ రచయిత పద్ధతి ఆ రచయితకు వుండొచ్చు. అయితే జీవితం మాత్రం తన పద్ధతిలోనే సాగిపోతుంది. పద్మ కూడా అంతే..

ఇరవై సంవత్సరాల క్రితం ఈ దేశంలో ఏదో ఒక గొప్ప సంఘటన జరిగుండొచ్చు. అవన్నీ చౌదరికి అఖ్ఖర్లేదు. అన్నపూర్ణకి అఖ్ఖర్లేదు. వాళ్ళిద్దరికి కావల్సింది వక్కటే. అప్పుడు పద్మ పుట్టింది. అప్పుడు చౌదరికి వో పదెకరాల మాగాణి వుండేది. నిక్షేపంగా రెండరకలు కట్టేవాడు.కాలుమీద కాలేసుకుని తినలేదుకాని కష్టించినా కాస్తోకూస్తో హాయిగానే గడ్చి గట్టేక్కేది. పద్మకి ముందు పిల్లల్లేరు. పద్మ తర్వాత పిల్లల్లేరు. అందుకే పద్మ అదృష్టవంతురాలని పద్మ మేనత్త మాణిక్యం పద్మని చూసినప్పుడల్లా ముచ్చటపడేది. ఉయ్యాల్లో పద్మని ముద్దుచేస్తూ "ఇది నా కోడలు. దీన్ని ఎలా పెంచుతారో అన్నపూర్నొదినా" అని అనగలిగిందే గాని పద్మకి పదిహేనేళ్ళు దాటాకమాత్రం ఆ మాట అనలేక పోయింది. ఆ మాట అనటం అన్నపూర్ణకి బొత్తిగా యిష్టం వుండదని గుర్తించలేనంత

మూర్ఖురాలుకాదు మాణిక్యం. అయినా లోపల ఎక్కడో వోమూల కాస్తంత ఆశ లేకపోలేదు. ఎంతకాదన్నా చౌదరికి తాను వక్కతే చెల్లెలు...

పద్మ పెళ్ళి విషయంలో చౌదరిబుర్ర పనిచేయకుండా ఉండలేదు. తాను మర్చిపోతున్నా అన్నపూర్ణమ్మ గుర్తుచేస్తూనే ఉంది. ఆ మాట అనుకొన్నప్పుడల్లా మాణిక్యం కొడుకు చౌదరికి గుర్తురాకుండా పోడు. మేనల్లుడిమీద తనకి వొల్లమాలిన ప్రేమ అనేది మాణిక్యానికి తెలియంది కాదు. వచ్చిన చిక్కల్లా నరసింహమే. మాణిక్యాన్ని నరసింహానికి యిచ్చేప్పుడు తనకున్న పదెకరాల్లో అయిదెకరాలు కట్నంకింద యిచ్చాడు. తండ్రి ఆస్తిలో కూతుర్కికూడా సమానవాటా యివ్వాలనే రూలు ఏదిలేదు ఆ రోజు. ఒకవేళ అలాంటిది వున్నా చౌదరి ఆ రూలుకోసం ఆ పని చేసేవాడు కాదు. శాసనాలమీద, శాసనసభలమీద, వాటికోసం ఎన్నుకోబడే అభ్యర్థులమీద చౌదరికి నమ్మకం లేదు. అట్టాగని ఎలక్షన్లలో వోటు వెయ్యకుండా మాత్రం లేడు. తన కులపోడు నిలబడ్డప్పుడు వోటేసేవాడు. వాడు ఏ పార్టీ అనేది తనకి అనవసరం.

ఒక్కగానొక్క చెల్లెలని అయిదెకరాలిచ్చాడు. అప్పటికి అన్నపూర్ణ తన యింటి యిల్లాలు కాలా. అయివుంటే యిచ్చుండేవాడు కాదు. అయిదెకరాలు తీసుకున్న తర్వాత మాణిక్యం అన్నమాట చౌదరి యింకా మర్చిపోలేదు. నిజానికి మాణిక్యం ఆ విషయం యిప్పటికీ ఎత్తిపొడుస్తుంది. మాణిక్యం ఎత్తిపొడవటంలో ఆమె తప్పులేదు. అమ్మ నగలు యిమ్మంది మాణిక్యం. అమ్మ కూడా నగలు కూతురికే యిస్తానంది. తండ్రి యింతెత్తుకు లేశాడు అమ్మమీద. ఈ వంశంలో అత్త నగలు కోడలికివ్వటం ఆచారమన్నాడు. అంతగా కూతురికి కావాలంటే అయిదెకరాలు వాడు రాసిస్తాడన్నాడు. మొదట్లో చౌదరి అవాక్కయ్యాడు. ఆ తర్వాత తేరుకొన్నాడు. తండ్రి మాటల్లో బోలెడు నిజం వుందని బ్యాంకులు ఆ తర్వాత్తర్వాత ఋజువుచేశాయి. భూమి తాకట్టుకన్నా బంగారం తాకట్టు సులువు. బంగారాన్ని కళ్ళకద్దుకున్నట్టు అప్పులిస్తాయి బ్యాంకులు... యిదిగో అట్టా యిచ్చాడు అయిదెకరాలు..

పద్మ తప్పటడుగులు వేసేనాటికి చౌదరి యిష్టాయిష్టాలకు సంబంధం లేకుండానే వ్యవసాయంలో అనేక మార్పులొచ్చాయి. జొన్న స్థానాన్ని పొగాకు ఎప్పుడో ఆక్రమించేసింది. దాన్ని ప్రక్కకి నెడుతూ పత్తి రంగ ప్రవేశం చేసింది. పంటలు భూమిని సొంతం చేసుకున్నాయి. బడాబడా పెట్టుబడిదారుల ఫ్యాక్టరీలకి

# పునాదిరాళ్ళు

అమరజ్యోతి*

అవి మధురమైన రోజులు.

పదిమందితో కలిసి పంచుకునే కష్టాలు మధురంగానే ఉంటాయిమరి.

✠ ✠ ✠

అప్పటికే బాగా రాత్రయిపోయింది. నీలాకాశం, నిండైన వెన్నెల, అడవి నిటారుగా నిద్రపోతోంది.

వేసవి సెలవుల్లో చేయాల్సింది విహారయాత్రకాదు, విలేజ్ క్యాంపెయిన్ అంటూ బయలుదేరిన తొమ్మిదిమందిగల విద్యార్థి బృందానికి అదే మొదటిరోజు.

నాలుగురోజుల రాజకీయ పాఠశాల ముగించుకొని తిన్నగా ఆ అడవిలోని పల్లెకు వచ్చినట్టున్నారు. నడిచి నడిచి అందరి కాళ్ళు పీకుతున్నాయి. ఆ పూట తిండి దొరకలేదు. తాము పెట్టిన మీటింగ్‌కి వినడానికి వచ్చినవాళ్ళు వచ్చినట్టుగానే వెళ్ళిపోయారు. అక్కడ కొనుక్కుతిందామన్నా ఏదీ దొరకదు. దొరికినా అలా కొనుక్కుతినకూడదని నియమం పెట్టుకున్నారు కాబోలు. తుండుగుడ్డలో చాకలివాళ్ళలా అన్నం అడుక్కుందామన్నాడు బృందం కమాండరు వెంకన్న. వాళ్ళకది కొత్త. కాలేజీలో చదువుతున్న కుర్రకారాయె. అది కొంచెం సిగ్గనిపించినట్టుగా వుంది, వెనుకాముందరయ్యారు. అంతలో పుణ్యకాలం కాస్తా గడచిపోయింది. అడవితోపాటు ఆ పల్లెకూడా నిద్రలోకి జారుకుంది.

---

* *అమరజ్యోతి పేరుతో ఈ కథ రాసింది – బి.ఎస్. రాములు*

వాళ్ళకది కొత్త. వాళ్ళకివన్నీ కొత్తే. ఆ మనుషులూ కొత్త. ఆ అనుభవమూ కొత్త. వెంకన్నకు ఆ కమాండరు బాధ్యతా కొత్తే. ఇంతకు ముందోసారి యిలా వెళ్ళినప్పుడు అంతా హాయిగా గడిచిపోయింది. అవన్నీ రైతుకూలీ సంగాలంటే తెల్సిన వూళ్ళాయె.

ఎవరికీ నిద్రొస్తున్న జాడలేదు. ఓ వేపు ఆకలిగా వుంది. మరోవేపు ఉత్సాహంగా వుంది. ఆ వాతావరణం ఎంతో హాయిగా వుంది.

వెంకన్నకు ఏమీ తోచడంలేదు. నిద్రరాక ఏదో ముచ్చట మొదలెట్టాడు. క్రమంగా అది చిన్నప్పటి ముచ్చట్ల ముచ్చటగా మారిపోయింది. ఆ వుత్సాహంలో అది రాత్రనీ, యిది ఆకలి అనీ, అది కొత్తనీ, యిది పాతనీ అన్నీ మరచిపోయారు.

అదంతా వింటుంటే రవికి ఏదోలా వుంది. గలగలా పారే ఏరు మూగనోము పట్టింది. అబ్బో వాళ్ళవి ఎంత గొప్ప అనుభవాలో! పాతబడ్డారనుకున్నవాళ్ళే కొత్తవాళ్ళలా కన్పిస్తున్నారు. వాళ్ళకూ తనకూ మధ్య యింతదూరం వుందా?

రవికి తమకన్నా కొంచెం మెరుగ్గా బతికేవాళ్ళన్నా బిడియమే. ఒక రకమైన భయంకూడా. తనవంతొచ్చేసరికి మాట పెగల్లేదు.

నిజమే. గతం కొందరికి మధురంగానే వుంటుంది. కొందరికది సింద్‌బాద్ సాహసాల్లానూ వుంటుంది. గట్టెక్కిన కష్టాల్ని అలా తలచుకున్నా మధురమే. కాని తనవి గట్టెక్కిన కష్టాలు కాదు. మరచిపోవాలనిపించే జ్ఞాపకాలు – మధురంగా ఎలా వుంటాయి మరి!

మరీమరీ బలవంతపెట్టడంతో భయంభయంగా నోరువిప్పాడు రవి.

✠ ✠ ✠

ఆ గుడిశె కాజీపేట రైల్వేస్టేషన్‌కి కేకపెట్టు దూరంలో వుంది. ఆ వీధి మురికిగా వుంది. మురుక్కాలువలు రోడ్డుమీద అక్కడక్కడ మడుగుకట్టి మరీ మురికిగా వుంది. వీధి దీపాలు సైతం మురికిగానే మినుకు మినుకుమంటున్నాయి.

ఆ గుడిశె తలుపు ఓరగా వేసివుంది. ఆ తలుపు సందులోంచి ఓ వెలుగుచార వాకిట్లోకి ప్రసరిస్తోంది. అది ఉదయం నుంచి రవికోసమే ఎదురుచూస్తున్న అమ్మమ్మ చూపులా మసకమసగ్గా వుంది.

పొద్దున బడికంటూ వెళ్ళి రవి మళ్ళీ యిదే రావటం. కళ్ళు పీక్కు పోయాయి. డొక్క లోపలికి ఈడ్చుకుపోయింది. ఆకలిగా వుంది. అలసటగా వుంది. ఏదో మగత కమ్ముతోంది. చిరిగిన నిక్కరు జారిపోతోంది. చేతిలోని నాలుగు పుస్తకాలే

# మాబడి

మయూరి *

అత్తయ్యా! నన్ను మరీ మొహమాట పెట్టేస్తున్నారు. ఇన్ని యిబ్బందుల్లో మీరిలా అంతేసి డబ్బులుపోసి వాచీ ఎందుకు కొనుక్కొచ్చారు. బ్యాంకులోవున్న మీ గొలుసు విడిపించుకొచ్చినా బావుండేది. పోనీ ఎలాగూ తెచ్చారు. రమకు బావుంటుంది.

అదేంటే రమా? వొద్దు వొద్దంటూ అలా పారిపోతావేం? నిన్నటి దాకా నువ్వు నాతో నాన్నని అడిగిపెట్టమని గుసగుసలు పోలేదూ! ఈ యిబ్బందులన్నీ చూస్తూ నాకే నోరురాలా! ఇప్పుడెలాగూ తెచ్చారుగా! తీసుకో...

నన్ను బాగా మొహమాటపెట్టేస్తున్నారు. తోడపుట్టిన సొంత అన్నయ్య యింటిలోనూ యింత ఆదరం దొరుకుతుందనుకోను. ముక్కూ మొహం తెలియని నన్ను మీరింతలా ఆదరిస్తున్నారు. ఇది ఏనాటి అనుబంధమో!....

బావుంది రమా! నేను ఎప్పటికీ యిక్కడేవుంటే అక్కడెలాగా? ఈ కొద్ది రోజుల్లోనే ఎంత లావెక్కానో చూడు. పాత జాకెట్లు పట్టక నువ్వేగా మొన్న రెండు కొత్త జాకెట్లు కుట్టించుకొచ్చిందీ! మీరింతలా సుఖపెట్టేస్తే ఆనక పనికి బద్దకిస్తానేమో... ఈ కాస్తదానికి అంత రెస్టవసరం లేదులే.

వాళ్ళొస్తే రేపోమాపో వెళ్ళిపోతానంటావు. వెళ్ళక తప్పదుగా మరి.

బావుందత్తయ్యా! రమ విలేజి క్యాంపెయిన్ వెళ్తే చూస్తుంది. మరి నేనెలా తెలుసుకోడం అంటావు. ఎవరో ఒహరు చెప్పకపోతే ఎలా తెలుస్తాయని మీరనేది

---

* *మయూరి పేరుతో ఈ కథ రాసింది – బి.ఎస్. రాములు*

నిజమే. మామయ్యని ఓ నెల లీవు పెట్టమనరాదూ! పొద్దున్నుంచి రాత్రిదాకా పనితో సతమతమయ్యే మీకు కొంత రెస్టూ దొరుకుతుంది. మీవంటి వాళ్ళొస్తే మా వాళ్ళందరికి ఎంతో తృప్తిగానూ వుంటుంది. మీలాంటివాళ్ళు యింతంత దూరాన వుండికూడా మా ఆపదల్లో తోడుగా వుంటారన్న విషయం మా వాళ్ళకు ఎంత ధైర్యాన్నిస్తుందో!.....

నాది ఏ పాటి చదువు రమా! ఇపుడు చదువను రాయను బాగానే వస్తుందిగానీ ఎంతైనా మీ కాలేజీల్లాంటి చదువు కాదుగా.

ఏంటి రమా! నువ్వు రోజురోజుకు మరీ చిన్న పిల్లవై పోతున్నావు. సరే, చెప్తాగానీ! అబ్బో అలా చెయ్యిపట్టి లాగబోకు. నొప్పిగా వుంది.

ఊరకే విన్నట్టుకాదు. ఈసారి సెలవుల్లో విలేజి క్యాంపెయిన్ చేస్తానన్న నీ మాట నిలబెట్టుకోవాలి. ఆ!

✠ ✠ ✠

ఆదిలాబాద్ ఆవల మహారాష్ట్ర – గఢ్‌చిరోలి జిల్లాలో 'కొయినూర్' అనే గిరిజన గూడెం వుంది. గూడెం అంటే మన హరిజనగూడేల్లాకాదు. మహా అయితే మొత్తం యాభయి గుడిసెలుంటాయి.

చుట్టూతా పర్వతాలు. వాటిమధ్యే కొన్ని పొలాలు. పొలాలు అంటే తరి అనుకొంటారు కొందరు, కాని కాదు. అన్నీ రాళ్ళు రప్పలు. వానకు పండితే పండినట్టు, లేకపోతే ఎండినట్టు.

ఆ యాభై కుటుంబాల్లో సోమన్న కుటుంబం ఒకటి. సోమన్న బలగం కొంచెం పెద్దదే. ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు. అయితే చిన్నాడు సుక్కు పాలయినా మరవకముందే తల్లీదండ్రీ మలేరియాతో పోయారు. ఇద్దరు అన్నలు వేరే గూడేల్లోకి యిల్లరికం వెళ్ళారు. ఇద్దరు అక్కలు ఆ గూడెంలోనే వుంటారు. పిల్లలు ఎదిగి ఎవరి సంసారం వాళ్ళదైపోయింది. సోమన్నకు కూడా యిద్దరు పిల్లలు. తమ్ముడికి యింకా పెళ్ళి కాకపోవడంతో అన్నతోనే వుంటున్నాడు.

సోమన్న అందరు గిరిజనుల్లాగే అమాయకుడు. సుక్కు సోమన్న కన్నా మరీ అమాయకుడు. పెళ్ళీడుకొచ్చినా పెళ్ళనే ధ్యాసేలేదు. వదినంటే కన్నతల్లిలా ప్రాణం. వదినమాట జవదాటడు. వదినకీ అంతే, తన పెద్ద కొడుకన్నట్టు ఆప్యాయంగా చూసుకుంటుంది.

సుక్కు అమాయకుడే కాని చుట్టూ కోటగోడలావున్న దండకారణ్యం అంటే ఎంతో ఇష్టం. పక్కనే పారే గోదావరి అంటే మరీ యిష్టం. గోదావరి ఒడ్డుకు

# షురూ

## యస్సెల్

వరంగల్ జిల్లాలోని ఆ పల్లెల గా యాల్లకయితే తలెముంత దొంగలే తిర్గుతరంటరుగని గా రోజు గదే యాల్లకు పోలీసులు ఏటకు బయలెల్లింగ్రు. వాళ్ళు రాంపురానికి వత్తాండ్లు. బాట సరిగాలేనందున బండ్ల గ్యాడలు బాగ లోతుకుండటంవల్ల వ్యాను మెల్లగా వత్తాంది. వ్యానులో వున్న పోలీసులు వ్యాను కుదుపులకు ఒకల్లమీదె ఒకలు పడుకుంట నానా హైరానా పడ్తాండ్లు. కొందరు ఎస్సయిగానిమీద గులుగుతాండ్లు.

వ్యాను ఊరి శివార్లకచ్చి తుమ్మలపక్క ఆగింది. టకటక అందరూ కిందకి దిగింగ్రు. ఇరవై మంది పైన్నే వున్నరు. ఎస్సయి ముందుపోతాంటే వానెనుక తల్లిగొర్రెనుక పిల్లగొర్లు పోయినట్టు పోలీసులు పోతాండ్లు.

పోలీసులు ఊర్లో కొచ్చిండ్లు. తమ జాతి జంతువులనేమో కుక్కలు కూడ మొర్గడంలేదు. పోలీసులు ఎనకమర్ర గుసగుసలు పెడ్తాంటే ఎస్సయి "ఏయ్ నోర్మూసుకోండి బే" అని గద్రాయించిండు. రెండు, మూడు సందులు మల్లినంక వాళ్ళు ఒక యిల్లుముందాగిండ్లు.

''నడవండ్రా లంజాకొడుకుల్లారా శాతనైతలేదురా'' అని ఎస్సయి దర్వాజకాడికి పోయిండు. పోలీసులందరుకూడ దర్వాజ దగ్గరికొచ్చి భుజాల కున్న తుపాకులను చేతులల్లకు తెచ్చుకున్నరు.

"సమ్మన్నా... సమ్మన్నా...." అని ఎస్సయి గొళ్ళెం కొట్టిండు. ఇంట్లోనుండి చప్పుడులేదు.

"సమ్మన్నా... సమ్మన్నా" అని ఎస్సయి ఇంకా బాగా గొళ్ళెం కొట్టిండు.

"ఎవరుల్లా" ఇంట్లోనుండి ఆడగొంతు.

"హ నేనేనక్కా... తలుపు తీయి"

"నేనేనంటె ఎవలయ్యా.." అని అనుకుంటే సమ్మయ్య తలుపు తీసిండు. వెంటనే ఎస్సయి రివాల్వర్ గురిబెట్టి–

"కదిల్తే కాల్చేత్త లంజాకొడుకా..." అని ఎంటికలు బట్టి బయటకు లాగిండు. సమ్మయ్య భార్య గంతమంది పోలీసుల్ని ఎస్సయి చేతులమొగన్ని చూసి లబ్బదిబ్బ మొత్తుకుంది.

"ఏయ్ లంజాముండా మొత్తుకుంటే నీ మొగున్ని కాల్చేత్తం... నోర్మూయ్.... అరేయి వీన్ని పట్టుకోండి" ఎస్సయి సమ్మయ్యని పోలీసుల కిచ్చిండు. సమ్మయ్య పెయ్యిమీద బనీను, లుంగీ మాత్రమే ఉన్నయ్. ఇద్దరు పోలీసులు చెరోరెక్క పట్టుకున్నరు. మొగన్ని కాల్చేత్తం అని ఎస్సయి అనగానే సమ్మయ్య భార్య కూలబడి మెల్లిగా సాపియ్యడం మొదలుపెట్టింది.

ఎస్సయి సమ్మయ్యని పోలీసులకిచ్చి ఇంట్ల సొరబడి అన్నీ సదిరిండు, కొంచెం సేపటికి బయటికొచ్చి మాదిగిండ్లల్లకు దారితీసిండు. వాని వెనుక పోలీసులు నడుత్తాండ్లు. మాదిగిండ్లకు, ఊరికీ మధ్య అరకిలోమీటరు ఎడం వుంది. గక్కడ సమ్మయ్య నాపి "అరేయ్ మీవోళ్ళనందర్ని నువ్వే పిలువాల్రా... దొంగనాటకాలాడితే... ఇక మా సంగతి తెల్సుకదా" అని ఎస్సయి మళ్ళీ నడవడం మొదలుపెట్టిండు.

మాదిగిండ్లకు పోయి ఒక ఇల్లు ముందాగిండ్లు. సమ్మయ్యను దర్వాజ కాడికి తీసుకొచ్చిండ్లు పోలీసులు. "పిలువు బే" అని ఎస్సయి పోలీసు దగ్గరి తుపాకి తీసుకొని మడిమతో గుద్దిండు.

"కొంరన్న" అని సమ్మయ్య నోట్లోనే గులుక్కున్నట్లు అన్నడు.

"ఛత్ బాగా పిలువు బే"

"కొంరన్న" ఏడ్చినట్టుగా సమ్మయ్య గట్టిగా పిల్సిండు. లోపల్నుండి సప్పుడి సడి లేకపోయేసరికి మళ్ళోసారి పిలువుమన్నట్లు ఎస్సయి తుపాకి మడిమతో మళ్ళోటేసిండు.

# సంజె నీడలు

శ్యామ్*

బారెడు పొద్దెక్కింది.

చల్లగా ఈదురుగాలి.

ముదురు కలుపుల రోజులు,

ఆ రోజు శనివారం. అది బట్వాడా రోజు కూడా

ఆలస్యంగా వచ్చేవాళ్లను నిన్నటిలాగా సగం కూలికైనా తీసుకోనన్నాడు రాంరెడ్డి దొర. ఊరోళ్ళందరి దగ్గరికన్నా ఒకరూపాయి ఎక్కువ వసూలు చేస్తున్నపుడు నేనెందుకు ఊర్కోవాలి? పావుగంట లేటయినా తీసుకోనంటున్నాడు. వచ్చేవాళ్ళు తొందరగా బయల్దేరండి – అని రాంరెడ్డి దొరకు పాలేరుగా పనిచేస్తున్న పోషవ్వ మరిది రాజయ్య ఆ వీధిలో అందరికీ వినపడేలా రొటీన్‌గా చెప్తున్నాడు.

కాని పోషవ్వకు నిన్న జరిగింది చూశాక ఆ మాట పక్కలో బాంబు పడ్డట్టుగా వుంది. చంటిదాన్ని చంకన వేసుకొని వెనక వరుసలో వెళ్తున్నవాళ్ళతో బయల్దేరినా పొలంకాడికి రెండు మైళ్ళు నడిచేసరికి బాగా వెనకబడిపోయింది. నిన్న అరగంట లేటయినందుకు పదిమందితో పాటు ఆమెని కూడా ససేమిరా వద్దన్నాడు. ఒకరూపాయి కూలీ ఎక్కువ వస్తుందనే ఆశ అడియాసయింది. ధనిక రైతుల దగ్గరైతే అర్ధరూపాయి ఎక్కువ వస్తుంది. మిగిలినవాళ్ళ దగ్గర ఎనిమిది రూపాయలేనాయె. అందుకని దొర పొలంలో పనికోసం వూళ్ళో అందరికీ

---

* *శ్యామ్ పేరుతో ఈ కథ రాసింది – బి.ఎస్. రాములు*

మనస్సులోనే ఒకరకమైన మానసిక పోటీ– అది చివరకు నిన్న అలా ముగిసింది. అందరూ కాళ్ళావేళ్ళా పడితే సగంకూలికి చేస్తామని ఒప్పుకుంటే మధ్యాహ్నం నుంచి పొలంలోకి దిగనిచ్చాడు దొర. ఈ పూట – పైపెచ్చు బట్వాడా రోజున – వెంటనే డబ్బులు చేతిలోకొచ్చే రోజుచూసి అదీ లేదంటున్నాడు దొర. అంతదూరం వెళ్ళి ఉట్టిచేతుల్తో తిరిగిరావడం ఎలా? ఇంకెవరికైనా పనిలోకి తీసుకుంటారా అంటే అదీలేదు. వాళ్ళంతా రేపు వచ్చేవాళ్ళను ఈ రోజే ఖాయం చేసుకుంటారాయె. రెడ్డికాపుల రత్నవ్వ వచ్చి అడిగిందిగానీ తానే ఊఁ అనలేదు ఆఁ అనలేదు. దొర పొలంలో అయితే యారాలు (తోడికోడలు) ఎల్లవ్వ ఒకపక్క, తాను ఒకపక్క, మధ్యలో పోషవ్వ పదేళ్ళ కొడుకు సమ్మయ్య – ఇలా మునుంలో సమ్మయ్య వెనకబడిపోకుండా చెరో చెయ్యివేసి కలుపు తీసుకుంటూ కలుపుకు పోవటానికి వీలవుతుంది. సమ్మయ్యకు పెద్దోల్ల కూలి గిట్టుతుంది. రత్నవ్వ వానికి సగం కూలీయే యిస్తానంది. యారాలు ఎల్లవ్వ మొగుడు, దొర దగ్గర పాలేరుండగా వేరేవాళ్ళ పొలంలోకి కూలీకి వస్తే ఎలా వుంటుంది?

అందుకే మరిదిమాట చెవినిపడ్డ పోషవ్వ మొదటి సైరన్ విన్నదానిలాగా గాబరాపడుతోంది. నిన్న ఉత్తప్పుడే ఆలస్యమైంది. పై పెచ్చు ఈ పూట వంటపని మధ్య ఓరకుంది (ముట్టయింది). నడిచే కాళ్ళల్లో కట్టె యిరకించినట్టయింది. ఉస్సురంది. పదేళ్ళ కొడుకు సమ్మయ్య బోరింగ్ కాణ్ణించి నీళ్ళు మోసుకొస్తున్నాడు.

పోషవ్వ ఏడాది కూతురికి యిన్ని వేన్నీళ్ళు పోసాననిపించి చాపలో పడుకోబెట్టింది. గుడిసె పక్కనే దడికట్టిన స్నానశాలలో తాను బడబడా యిన్ని చన్నీళ్ళే పోసుకుంది. ముట్టయిన చీరను తడిపి పనికి పోయి వచ్చాక రాత్రి వుతుక్కోవాలి అని – కుక్క ఎత్తుకుపోకుండా దానిపై బండ రాయి వుంచింది.

గబగబా సమ్మయ్యకు యింత మొక్కజొన్న గడుక వేసింది. తాను యింత వేసుకుంది. ఇంత గిన్నెలో కట్టుకుంది.

తలుపూ తాళం వేసింది. తలుపూ తాళం అంటే మరేంలేదు. సైకిళ్ళు, యింజన్లు గత్రాల ప్యాకింగ్‌కు వచ్చే బూరుగు డబ్బా చెక్కల్తో చేసిన చిన్న ఒంటిరెక్క తలుపు. దానికి కేబుల్ వైరుతో అల్లిన తాడు. ఆ తాడు కొక్కేనికి తగిలించి వడిదిప్పితే అదే తాళం అన్నమాట.

ఎంత తొందరపడ్డా మరిదితో సహా మగపాలేర్లంతా అప్పటికే వెళ్ళి

# లక్ష్మమ్మ

రజని

పొద్దుగూకుతున్న వేళ, పక్షులు గూళ్ళకు చేరుకుంటున్న వేళ, అప్పుడొకటి యిప్పుడొకటి రిక్షాలు ఆయాసంగా చౌరస్తాకేసి వెళ్తున్నాయి.

లక్ష్మమ్మ అదేపనిగా రోడ్డుపైకే దృష్టి సారించి ఏదో చూస్తూ కూర్చుంది.

లక్ష్మమ్మ పొద్దున్నుంచి అలా చూస్తూనే వుంది. ఆ యింట్లోవాళ్ళందరూ ఆ రోజంతా కళ్ళల్లో వత్తులు వేసుకుని చూస్తూనే వున్నారు. దీని కంతటికీ కారణం వయసులో ఉన్న ఆమె కొడుకు నాలుగు రోజుల్నుండి కన్పించడంలేదు.

ఆ ఊరి ప్రజలకు కనిపించకుండా పోవడమనేది మామూలయింది. ఆమె యింతకుముందు యిట్లాంటి సంగతులెన్నో విన్నదిగాని తన కొడుకే కనిపించకపోయే సరికి తట్టుకోలేకపోయింది. వడ్రంగి కుటుంబంలో పుట్టిన ఓ పేదతల్లి ఆమె. కొడుకు సంగతులేమైనా తెలుస్తాయేమోనని అలా చౌరస్తాకు బయల్దేరింది.

ఆమె అలా పోతుంటే పొరుగింటి ఎల్లవ్వ "ఎక్కడికి పోతున్నావు వదినే" అని పలకరించింది.

"ఏ గీడికే... చౌరస్తాకు" అన్నది లక్ష్మమ్మ

"చౌరస్తాలో ఏంపని, దేనికీ?" అడిగింది ఎల్లవ్వ.

"ఏ... ఉత్తగనే"

"గీ పొద్దుగూకి ఉత్తగెందుకు పోతవ్ గాని సంగతేందో చెప్పరాదూ?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+10**

* * *